ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

జాతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 13.04.2024 సమయం: 18. 10 గంటలు

ముఖ్యాంశాలు

1. తాగునీటిని నిరంతరాయంగా సరఫరా చేసేందుకు కావలసిన చర్యలను చేపడుతున్నామని పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా చెప్పారు.
2. వేసవి కాలంలో దేశంలో పెరిగే విద్యుత్ డిమాండ్ నెరవేర్చేందుకు గ్యాస్ ఆధారిత విద్యుత్ కర్మగారాల నుంచి ఉత్పత్తి పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది.
3. హైదరాబాద్ లోకసభ నియోజకవర్గం సహా రాష్ట్రంలో అన్ని లోక్ సభ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని రాష్ట్ర ప్రదేశ కాంగ్రెస్ కమిటీ సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్ తెలియచేశారు
4. బిజెపి అధికారంలోకి వస్తే ఉచిత రేషన్ పంపిణీ ఆరోగ్య సంరక్షణ పథకాలను కొనసాగిస్తుందని కేంద్రమంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి చెప్పారు

**WATER SUPPLY:** తాగునీటిని నిరంతరాయంగా సరఫరా చేసేందుకు కావలసిన చర్యలను చేపడుతున్నామని పంచాయతీ రాజ్ , గ్రామీణ అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా చెప్పారు. జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి , అదనపు కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఈరోజు వికారాబాద్ జిల్లాను సందర్శించిన సుల్తానియా .. తాండూర్ కాగ్నా నది నుండి వచ్చే తాగునీటిని సరఫరా చేస్తున్న పంపు హౌస్ ను తనిఖీ చేశారు. అధికారులు తాగునీటి సరఫరాను నిశితంగా పరిశీలిస్తున్నారని , నీటి ఎద్దడిని నివారించడానికి

కావలసిన చర్యలను తీసుకుంటున్నారని, ఆయన వెల్లడించారు. నీటి కొరతను అరికట్టేందుకు, ప్రజలకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ప్రభుత్వం ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటుందని చెప్పారు. సమయానికి Hand Pumps, Bore motors, Pipe lines కు మరమ్మత్తులు చేస్తూ నిరంతరాయంగా నీటినీ సరఫరా చేస్తున్నామని , అందుకు అన్ని వనరులను సమర్ధవంతంగా ఉపయోగించుకుంటున్నామని ఆయన అన్నారు. వేసవి కాలంలో, గ్రామంలోని పశువులకు నీటి తొట్టెలను ఏర్పాటు చేయాలని , సందీప్ కుమార్ Animal Husbandry Department అధికారులకు సూచనలు జారీ చేశారు. అలాగే కొడంగల్ యాలాల మండలం గ్రామాల్లో నీటి సరఫరా సామర్థ్యం పెంచేందుకు ప్రణాళికను సిద్ధం చేశారు. అలాగే Water Purity Testing కోసం గ్రామ పంచాయతీల్లో Chloroscope kits ని పంపిణీ చేశారు. 1044 పంపు సెట్లు, 495 hand pump లు మరమ్మత్తు చేయడానికి వికారాబాద్ కి 3.54 కోట్ల రూపాయలు జారీ చేశామని సందీప్ కుమార్ అన్నారు. అలాగే సందీప్ కుమార్ Parigi మండలంలో 135 MLD త్రాగునీటి సరఫరాను తనిఖీ చేశారని మిషన్ భగీరథ అధికారులు తెలియచేశారు.

PN

**GOVT- ELECTRICITY:** వేసవి కాలంలో దేశంలో పెరిగే విద్యుత్ డిమాండ్ నెరవేర్చేందుకు గ్యాస్ ఆధారిత విద్యుత్ కర్మాగారాల నుంచి ఉత్పత్తి పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. గ్యాస్ ఆధారిత ఉత్పత్తి కేంద్రాల నుంచి గరిష్ట స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి జరిపేలా చూసేందుకు ప్రభుత్వం విద్యుత్ చట్టం సెక్షన్ 11 కింద ఈ కర్మాగారాలకు ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం గ్యాస్ ఆధారిత ఉత్పత్తి కేంద్రాలను పూర్తిగా వినియోగించుకోవడం లేదని విద్యుత్ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. సెక్షన్ 11 కింద జారీచేసిన ఆదేశాల వల్ల రానున్న వేసవి కాలంలో అత్యధిక స్థాయిలో గ్యాస్ ఆధారిత ఉత్పత్తి కేంద్రాల నుంచి విద్యుత్ వినియోగం జరపాలని నిర్ణయించారు మే ఒకటో తేదీ నుంచి జూన్ 30వ తేదీ వరకు విద్యుత్ ఉత్పత్తి సరఫరాకి సంబంధించి ఈ ఆదేశాలు అమల్లో ఉంటాయి.

**CONGRESS:** హైదరాబాద్ లోక్ సభ నియోజకవర్గం సహా రాష్ట్రంలో అన్ని లోక్ సభ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని రాష్ట్ర ప్రదేశ కాంగ్రెస్ కమిటీ సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్ తెలియ జేశారు. గాంధీభవన్లో ఈరోజు విలేకరులతో మాట్లాడుతూ.. ఆయన హైదరాబాద్ లో క్ స భ స్థానంలో పోటీ చేయాలని పార్టీ కచ్చితంగా అభిప్రాయంతో ఉందని తెలియజేశారు. ఈ ఎన్నికల్లో తమ పార్టీకి ఎంఐఎం పార్టీకి అవగాహన కుదిరిందని వచ్చిన సందేహాలు ఊహాగానాలను ఆయన తిరస్కరించారు . భారతీయ జనతా పార్టీ, కాంగ్రెస్ పార్టీని దెబ్బతీస్తే ఎందుకు ఇటువంటి పుకార్లు వ్యాప్తి చేస్తుందని ఆయన ఆరోపించారు. ప్రజలు , కాంగ్రెస్ కార్యకర్తలు కూడా అటువంటి ఊహాగానాలను ఏ మాత్రం పట్టించుకోరని నిరంజన్ అన్నారు . హైదరాబా ద్ లో మైనారిటీ ఓటర్లు , ఎంఐఎం పార్టీ అభ్యర్థి అసదుద్దీన్ ఓవైసీని ఓడించేందుకు కృతనిశ్చయంతో ఉన్నారని నిరంజన్ చెప్పారు.

**<u>CENTRE – PULSES:</u>** పప్పు ధాన్యాల్లో ఫార్వర్డ్ ట్రేడింగ్ జరిపే వారిపైన కఠిన చర్య తీసుకుంటామని ప్రభుత్వం స్పష్టం చేసింది. నిత్యవసర సరుకుల చట్టంలో ఉన్న వివిధ నిబంధనల కింద ఫార్వర్డ్ ట్రేడింగ్ జరిపే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు వినియోగదారుల వ్యవహారాల శాఖ కార్యదర్శి నిధి కరే చెప్పారు . పప్పుధాన్యాల పరిశ్రమల్లో ప్రతినిధులతో అనేక సమావేశాలు జరిపిన సందర్భంగా ఆమె ఈ విషయం చెప్పారు. ఏప్రిల్ 15వ తేదీ నుంచి ఆన్లైన్ స్టాక్ సమీక్ష జరిపిన సందర్భంగా ఆమె పరిశ్రమ మార్కెట్ వ్యవస్థలతో సమావేశాలు జరిపారు. పప్పు ధాన్యాల నిల్వలకు సంబంధించి తమకు పరిశ్రమ నుంచి

మార్కెట్ వ్యవస్థల నుంచి అందిన సమాచారం మేరకు వినియోగదారుల వ్యవహారాల శాఖ కార్యదర్శి ఈ సమీక్ష సమావేశాలు నిర్వహించారు.

ఎన్ ఎస్ డీ

**BREAK**

**PM-INDIA GAMERS:** దేశంలో గేమింగ్ పరిశ్రమను E క్రీడా రంగాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకుంటోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. మనదేశంలో అగ్రస్థానంలో ఉన్న గేమర్స్ తో మాట్లాడుతూ నరేంద్ర మోదీ.. ప్రస్తుత ప్రభుత్వం గేమర్ల సృజనాత్మకతను గుర్తించిందని చెప్పారు. గేమర్లతో తన సమావేశాన్ని ఆయన సోషల్ మీడియాలో పంచుకుంటూ యువజనులు ఈ సృజనాత్మకమైన పరిశ్రమలో కొత్త అవకాశాలు అందిపుచ్చుకోవాలని చెప్పారు. గేమింగ్ పరిశ్రమకు మరింత సాధికారత కల్పిస్తామని చెప్తూ నరేంద్ర మో దీ.. గేమర్లు కొత్త శిఖరాలను అధిరోహించేందుకు వారికి స్వేచ్ఛాయుతమైన వాతావరణము ఉండాలని చెప్పారు . దేశంలో పెరుగుతున్న గేమింగ్ E స్పోర్ట్స్ పరిశ్రమల ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని ప్రధానమంత్రి చెప్పారు. భారత పౌరాణిక గాథలు వాతావరణంలో మార్పులు వంటి ఇతివృత్తాలను గేమర్స్లో ప్రవేశపెట్టాలని ఆయన సూచించారు.

ఎన్ ఎస్ డీ

**BRS:** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్ రావు ఈ సాయంత్రం చేవెళ్ల పార్లమెంటరీ నియోజకవర్గం నుండి తన ప్రచారాన్ని తిరిగి ప్రారంభించనున్నారు. హైదరాబా ద్ మినహా రాష్టంలోని అన్ని లోక్ సభ నియోజకవర్గాలలో సమావేశాలు నిర్వహించనున్నారు. ఈ సమావేశాలు ఎన్నికల తేది వచ్చే నెల 13 కి రెండు

రోజుల ముందు వరకు కొనసాగుతాయి. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఈ పార్టీ ఓటమి తరువాత నిర్వహించిన సమావేశాల్లో ఇది మూడవది. ఈ సమావేశానికి 50,000 మంది హాజరవుతున్నారు. చేవెళ్ల పార్లమెంటరీ నియోజకవర్గం స్థానానికి BRS అభ్యర్థిగా కాసాని జ్ఞానేశ్వర్ పోటీ పడుతున్నారు. ఈ స్థానానికి BJP అభ్యర్థిగా కొండ విశ్వేశ్వర్ రెడ్డి పోటీ చేస్తున్నారు . BRS పార్టీ ఈ ఎన్నికల్లో విజయం సాధించడానికి కృషి చేస్తుంది. BRS పార్టీ సిట్టింగ్ MP రంజిత్ రెడ్డి.. ఈ పార్టీని వీడి కాంగ్రెస్ లో చేరడంతో BRS పార్టీ ఈ నియోజకవర్గంపై దృష్టి సారించింది.

**SHANKAR**

**<u>KISHAN REDDY:</u>** బిజెపి అధికారంలోకి వస్తే ఉచిత రేషన్ పంపిణీ ఆరోగ్య సంరక్షణ పథకాలను కొనసాగిస్తుందని కేంద్రమంత్రి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి చెప్పారు. జాతీయ భద్రతను కాపాడడంలో ఉగ్రవాదాన్ని నిరోధించడంలో ఆర్థిక అభివృద్ధిని పెంపొందించడంలో నరేంద్ర మో దీ ప్రభుత్వం సాధించిన విజయాల గురించి ఆయన ఈరోజు ప్రముఖంగా ప్రస్తావించారు. పేదలకు వైద్య చికిత్స అందించేందుకు ఆర్థిక సహాయంతో సహా ఇప్పటికే అమల్లో ఉన్న వివిధ పథకాలకు బిజెపి మద్దతు కొనసాగుతుందని ఆయన చెప్పారు . రాష్ట్రంలో ప్రస్తుత ప్రభుత్వం పరిపాలనను ఆయన ఈరోజు కర్త బదులు జరిపిన ఎన్నికల ప్రచార సభలో విమర్శించారు . దేశ భద్రత భవిష్యత్తు కోసం ఓటు వేయాలని అంటూ ఆయన ప్రధానమంత్రి సమర్థవంత పాలన గురించి తన ప్రసంగంలో ప్రస్తావించారు.

**PN**

**<u>SHABBIR:</u>** ముఖ్యమంత్రి రేవంత రెడ్డిని అప్రతిష్ట పాలు చేసేందుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు విద్వేషపూరితమైన ప్రచారం చేస్తున్నారని , ఎస్సీ , ఎస్టీ , బీసీ ,

మైనారిటీస్ పై రాష్ట్ర ప్రభుత్వానికి సలహాదారు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మహమ్మద్ షబ్బీర్ అలీ ఈరోజు ఆరోపించారు . హైదరాబాదులో విలేకరులతో మాట్లాడుతూ ఆయన .. టిఆర్ఎస్ నాయకులు రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి. పార్టీ నాయకుడు రేవంత్ రెడ్డి కి పెరుగుతున్న ప్రజాదరణను తిప్పి కొట్టేందుకు తగ్గించేందుకు విశ్వ ప్రయత్నం చేస్తున్నారని షబ్బీర్ అలీ అన్నారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ నాయకుల ఫోన్లు టాప్ చేస్తున్నారని కేటీఆర్ చేసిన ఆరోపణలను అవహేళన చేశారు.

**PN**

**BHADRACHALAM:** శ్రీరామ నవమిని పురస్కరించుకుని ఈరోజు నుండి ఏప్రిల్ 16 వరకు భద్రాచల అంతరాలయ సేవ , తలంబ్రాల సేవా టికెట్లను స్పీడ్ పోస్ట్ ద్వారా భక్తులకు అందజేయనున్నారు. తెలంగాణ పోస్టల్ సర్కిల్ సమన్వయంతో ముత్యాల కళ్యాణ తలంబ్రాలు, ప్రసాదం భక్తుల ఇళ్లకు పోస్టులో చేర్చుతామని దేవాలయ శాఖ ఒక పత్రికా ప్రకటనలో పేర్కొంది. ఈనెల 17న భద్రాచల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి అంతరాలయ అర్చన జరుగుతుందని, భక్తులు సమీపంలోని పోస్టాఫీసులో ఛార్జీలు చెల్లించి ఈ సేవలను బుక్ చేసుకోవచ్చునని దేవస్థానం తెలియచేసింది.

**PN**

**WARANGAL:** వరంగల్ జిల్లా నర్సంపేట పోలీస్ స్టేషన్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఈరోజు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా పోలీస్ కమిషనర్ స్టేషన్ లోని పరిసరాలను పరిశీలించారు. అనంతరం స్టేషన్ నందు విధులు నిర్వహిస్తున్న

పోలీస్ అధికారుల వివరాలతో పాటు పెండింగ్ కేసులు , స్టేషన్ పనితీరును

**అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ** : అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్‌ను వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఈ రోజు కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఏప్రిల్ 14 నుంచి 20 వరకు అగ్నిమాపక వారోత్సవాలు జరుగుతాయని తెలిపారు.

HANAMKONDA

రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ సీజన్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పూర్తి చేస్తామని, అందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. ఈ రోజు హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం నాగారంలోని ధాన్యం కొనుగోలు కేంద్రం, కమలాపూర్ మండలం అంబాల, కమలాపూర్ మార్కెట్ యార్డ్ లో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ సిక్తా పట్నాయక్ తనిఖీ చేశారు.

**PTC, HANAMKONDA**